నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

శుక్రవారం 1 డిసెంబర్ 2023
FRIDAY, DECEMBER 1, 2023 | PEDDAPALLI | పేజీలు : 8 PAGES



ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న ధర్మపురి, పెద్దపల్లి, మంథని, రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థులు కొప్పుల ఈశ్వర్, దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధూకర్, కోరుకంటి చందర్

జిల్లాలో పోలింగ్ శాతం **69.04**

గురువారం సాయంత్రం 5గంటల వరకు నియోజకవర్గాల వారీగా నమోదైన పోలింగ్ శాతం వివరాలు

| నియోజకవర్గం | పోలింగ్ శాతం |
|---|---|
| కరీంనగర్ | 64.17 |
| మానకొండూర్ | 75.12 |
| హుజూరాబాద్ | 70.23 |
| చొప్పదండి | 70.25 |
| జగిత్యాల | 73.54 |
| కోరుట్ల | 73.69 |
| ధర్మపురి | 77.5 |
| సిరిసిల్ల | 73.42 |
| వేములవాడ | 78.43 |
| పెద్దపల్లి | 67.01 |
| రామగుండం | 67.21 |
| మంథని | 74.12 |

ఓదెల: కొమిరెలో క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లు





జ్యోతినగర్: ఓటు వేసిన అనంతరం సిరా గుర్తును చూపుతున్న యువతులు

.. 2లో



జ్యోతినగర్: ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలిస్తున్న సిబ్బంది

# ముగిసిన సమరం

## అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

- ఉమ్మడి జిల్లాలో సజావుగా ఓటింగ్
- ఉదయం 7 గంటల నుంచే కదిలిన ఓటర్లు
- సమయం ముగిసినా 172 కేంద్రాల్లో బారులు
- పలుచోట్ల కొద్దిసేపు ఈవీఎంల మొరాయింపు
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతం
- ఊపిరిపీల్చుకున్న యంత్రాంగం
- స్ట్రాంగ్ రూముల్లో అభ్యర్థుల భవితవ్యం
- ఈ నెల 3న ఓట్ల లెక్కింపు
- గెలుపోటముల అంచనాల్లో నేతలు తలమునకలు
- ఎల్లుండి దాకా ఎదురుచూపులే



అసెంబ్లీ ఎన్నికల సమరం ముగిసింది. ఇక కౌంటింగ్ మాత్రమే మిగిలి ఉన్నది. గురువారం పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగింది. చెదురుమదురు ఘటనలు మినహా అంతటా ప్రశాంతంగా పూర్తయింది. 12 నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 దాకా.. కొన్ని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా మంథని నియోజకవర్గంలో నాలుగు గంటల దాకా ఓటింగ్ సాగింది. సమయం దాటినా దాదాపు 172 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరడంతో అదనంగా ఒకటీ రెండు గంటల పాటు కొనసాగించాల్సి వచ్చింది. గతంతో పోలిస్తే ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలోనూ పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా.. ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో నాలుగు జిల్లాల యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నది. ఓటింగ్ తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూముల్లో భద్రపరచగా, ఆయా పార్టీల అభ్యర్థులు గెలుపోటముల అంచనాల్లో మునిగి తేలుతున్నారు. ఆదివారం ఓట్ల లెక్కింపు ఉండనుండగా, ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.

**- కరీంనగర్, నవంబర్ 30 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**



సిరా గుర్తును చూపుతున్న యువతులు

.. 8లో

### కేసీఆర్ పాలనపై సంపూర్ణ విశ్వాసం

ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

### బీఆర్ఎస్ గెలుపు ఖాయం

మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ .. 8లో

### అభివృద్ధిని చూసి ఆదరించారు

పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

.. 8లో



## 98 ఏండ్ల అమ్మ.. 71 ఏండ్ల కొడుకు

- పెద్దపల్లిలో ఓటేసిన తల్లీకొడుకులు

పెద్దపల్లి పట్టణం ముత్యాల పోచమ్మ వాడకు చెందిన 98 ఏళ్ల మంథని వెంకటమ్మ, 71 ఏండ్ల ఆమె కొడుకు మంథని వెంకటేశం కలిసి గురువారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. ఓటు హక్కు వచ్చిన నాటి నుంచి ఓటు వేస్తున్నానని వెంకటమ్మ సంబురంగా చెప్పారు. కాగా వారిని పోలింగ్ సిబ్బంది అభినందించారు.

**- పెద్దపల్లి, నవంబర్ 30**

